ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 127 | గురువారం 5 ఫిబ్రవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

## ఇక అన్నీ ఉమ్మడి
# అజెండాతోనే





- చంద్రబాబు, పవన్ అత్యంత కీలక భేటీ..
- తిరుమల లడ్డూ వ్యవహారం, కూటమి సమన్వయం, రాజ్యసభ ఎన్నికలపై సుదీర్ఘ చర్చ..
- టిడిపి - జనసేన - బిజెపి కలసి ముందుకు వెళ్లే స్పష్టమైన రూట్ మ్యాప్..
- ప్రభుత్వ పాలనతో పాటు రాజకీయంగా కూటమిని బలోపేతం చేసే వ్యూహం..

> ఏపీ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగినట్టే కనిపిస్తోంది. ఉమ్మడి అజెండాతో ముందుకు సాగుతూ వైకాపా రాజకీయ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలన్న స్పష్టమైన నిర్ణయానికి కూటమి నాయకత్వం వచ్చినట్టు తెలుస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం సీఎంవోలో నిర్వహించిన కీలక భేటీ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

చంద్రబాబు-పవన్ భేటీ ఏపీ రాజకీయ భవిష్యత్ దిశను నిర్ణయించే సమావేశంగా అభివర్ణిస్తున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ పరిపాలన, రాజకీయ సమన్వయం, ప్రతిపక్ష వైసీపీ అనుసరిస్తున్న వ్యూహాలు, అలాగే రానున్న రాజకీయ సవాళ్లపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ నిర్ణయాలను వక్రీకరిస్తూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు సమిష్టి వ్యూహం అవసరమన్న అభిప్రాయానికి ఇద్దరూ వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ వ్యవహారాన్ని రాజకీయంగా మలిచి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలను ఎలా ఎదుర్కోవాలన్న అంశం కూడా ఈ సమావేశంలో కీలకంగా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఈ తరహా అంశాల్లో ఇకపై కూటమిలోని మూడు పార్టీలు ఒకే స్వరంతో స్పందించాలని, భిన్నాభిప్రాయాలు బయటకు రాకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య రాజకీయంగా (మిగతా 2లో)



## ఆగ్రహం వ్యక్తం చేసిన
# జగన్
## చంద్రబాబుపై తీవ్ర విమర్శలు

- అంబటి ఇంటిపై దాడి జంగిల్‌రాజ్‌కు నిదర్శనం..
- తాడేపల్లి నుంచి గుంటూరుకు జగన్ భారీ కార్ల ర్యాలీ..
- ధ్వంసమైన అంబటి ఇంటి పరిశీలన..
- బాధిత కుటుంబానికి భరోసా.. అండగా వుంటామని హామీ..
- రాష్ట్రంలో భయానక వాతావరణం..
- తిరుమల నెయ్యి అంశంలో కూటమి దుష్ప్రచారం...
- మాజీ సిఎం వైయస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు..

**గుంటూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇవాళ పార్టీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసానికి వెళ్లి, ఇటీవల టీడీపీ క్యాడర్ ధ్వంసం చేసిన ఘటనను ప్రత్యక్షంగా పరిశీలించారు. చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యల అనంతరం అంబటి ఇంటిపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించిన జగన్, రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోందంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఉదయం 10 గంటల తర్వాత తాడేపల్లిలోని తన నివాసం నుంచి గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటికి జగన్ భారీ కార్ల ర్యాలీతో బయలుదేరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో జాతీయ రహదారి మొత్తం వాహనాలతో నిండిపోయింది. పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని చెప్పినా జగన్ వెనక్కి తగ్గలేదు. హైవేపై సాగిన భారీ ర్యాలీని చూసేందుకు రోడ్ల పక్కన ప్రజలు పెద్ద సంఖ్యలో మిగతా 2లో



## బడ్జెట్‌పై
# ఫోకస్

- 14న బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావుల..
- వివిధ శాఖల అధికారులతో ప్రీ-బడ్జెట్ సమాలోచనలు..
- ఐదుశాఖలకు చెందిన మంత్రులతో వరుస భేటీలు..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రిపయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక మంత్రి వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బ్జడెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక (మిగతా 2లో)



## బీజెపికి
# బూస్ట్

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పవన్ కళ్యాణ్..
- పవన్‌ను కలసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు రామచంద్రారావు..

**హైదరాబాద్(తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను (మిగతా 2లో)



## పేదల ఆరోగ్యానికి
# భరోసా
### నల్లమాడలోని ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

**నల్లమాడ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

రోగం వస్తే ఎటు వెళ్లాలో తెలియని గ్రామీణ ప్రజలకు భరోసా కలిగిస్తూ, "ప్రభుత్వ వైద్యం అంటే అపనమ్మకం అవసరం లేదు. మమ్మల్ని నమ్మి రండి... మీ ఆరోగ్యాన్ని మేం భరోసానిస్తాం" అంటూ శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పిలుపునిస్తున్నారు. అన్ని వసతులతో, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ వైద్యశాలపై విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నారు. పలు రోగాలతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించలేని పేదలకు నల్లమాడ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆశాకిరణంగా మారింది. ఆసుపత్రిలో మొత్తం 172 రకాల వైద్య ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉండటంతో పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా లభిస్తోంది. పెద్ద ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో లేని గుండె జబ్బుల నిర్ధారణ పరీక్షలు, షుగర్‌కు సంబంధించిన హెచ్‌బిఏ1సి పరీక్షలు, డయాలసిస్‌కు వెళ్లే రోగులకు ముందస్తుగా చేసే కిడ్నీ, లివర్ ఫంక్షన్ పరీక్షలు ఇక్కడ నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ బాబ్‌జాన్ తెలిపారు. పగలు,రాత్రి తేడా లేకుండా ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని తెలిపారు. సాధారణ డెలివరీలతో పాటు (మిగతా 2లో)

## స్వర్ణగ్రామం - స్వర్ణ వార్డు ఉద్యోగులకు
# తీపి కబురు




- ఉద్యోగుల రేషలైజేషన్, పదోన్నతులపై స్పష్టత..
- మూడంచెల వ్యవస్థపై సమీక్ష పూర్తి..
- గిరిజన ప్రాంతాల్లో ఆధార్ క్యాంపుల ఏర్పాటు..
- ప్రజల అభిప్రాయాలతో పనితీరు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

రాష్ట్రంలో వివిధ సమస్యలతో ఇప్పటికే తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులకు ఎట్టకేలకు ఊరటనిచ్చే శుభవార్త లభించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన స్పందన లేక అసంతృప్తిగా ఉన్న ఈ ఉద్యోగుల విషయంలో సచివాలయాల శాఖ మంత్రి డీవీవీ స్వామి కీలక ప్రకటనలు చేశారు. అమరావతి సచివాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా (మిగతా 2లో)

## స్కూళ్లు, హాస్టళ్లలో సురక్షిత మంచినీరు
## ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు
# ఆదేశాలు
### బిసి సంక్షేమ శాఖ అధికారులతో సిఎం



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. బుధవారం నాడు రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల నిర్మాణంతోపాటు సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.. హాస్టళ్లలో శానిటేషన్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హెల్త్, ఎడ్యుకేషన్ (మిగతా 2లో)

## ఉపాధి కూలీలతో షర్మిల
# ముచ్చట్లు



- వందరోజుల పని కల్పించకపోవడంపై కూలీల ఆవేదన..
- చట్ట మార్పుతలతో పేదలకు జరుగుగున్న నష్టాలపై వివరణ..
- గునపం పట్టి కూలీలతో కలసి కష్ట నష్టాలు తెలుసుకున్న షర్మిల

**ధర్మవరం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

సత్యసాయి జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర మూడవ రోజు ధర్మవరం నియోజకవర్గంలోని రాఘవంపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. పేదల కడుపు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. (మిగతా 2లో)

## మరో బీహార్‌లా
# ఏపి
### రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది...
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**

ఎపి మరో బీహార్ లా మారుతోంది.. రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది ' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం విజయవాడ ఎంబివికె లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యిందని అన్నారు. నిన్నటి రోజున తిరుపతి యూనివర్సిటీలో జరిగిన ఘటన అత్యంత దారుణమన్నారు. విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసి కొట్టి హింసించారని? పోలీసులు చొరవ తీసుకొని ఉండకపోతే వారిని చంపేసి ఉండేవారని (మిగతా 2లో)

తెలుగోడు

# ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్



(మొదటి పేజి (తరువాయి)

గుమికూడారు. జగన్ ఎక్కడికక్కడ కారు ఆపుతూ అభిమానులను పలకరించుకుంటూ వెళ్లడంతో గుంటూరు చేరుకునే సరికి మధ్యాహ్నం దాటిపోయింది. చివరికి గుంటూరు సిద్ధార్థనగర్‌లోని అంబటి రాంబాబు నివాసానికి చేరుకున్న జగన్, ముందుగా ఇంటి వాకిట్లో ఉంచిన ధ్వంసమైన కారును పరిశీలించారు. టీడీపీ క్యాడర్ ఎలా ఇంట్లోకి దూసుకొచ్చి అంబటి ఇంటిని ధ్వంసం చేశారన్న వివరాలను పార్టీ నేతలు, కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఇవాళే జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు అంబటి కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం అంబటి సతీమణి, కుమార్తెలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అంబటితో పాటు ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు ఖూనీ చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడుపై జరిగిన దాడులు అత్యంత హేయమని పేర్కొన్నారు. "వీళ్లందరూ చేసిన తప్పేంటి? చంద్రబాబును ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. గుడికి వెళ్లి వస్తున్న అంబటిని గూండాలు అడ్డగించి, పోలీసుల సమక్షంలోనే కర్రలు, రాడ్లతో దాడి చేశారు. కారుపై దాడి చేసి బూతులు తిట్టారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల నెయ్యి అంశంలో కూడా చంద్రబాబు అండ్ కో కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్ధాలు ప్రచారం చేసి తిరుమల ప్రతిష్ఠతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. కేంద్రానికి చెందిన ఎన్డీడీబీ, ఎన్టీఆర్ ల్యాబ్‌లు, సీబీఐ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షల్లో నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని స్పష్టమైన నివేదికలు ఇచ్చాయని తెలిపారు. సీబీఐ రిపోర్టు స్పష్టం చేసినా చంద్రబాబు, పవన్, లోకేష్ మళ్లీ గోబెల్స్ ప్రచారానికి దిగారని, కుల,మతాలను రెచ్చగొట్టేలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని, గూండాగిరి పాలనకు ఇది స్పష్టమైన ఉదాహరణ అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# ఉపాధి కూలీలతో వైయస్ షర్మిల ముచ్చట్లు



(మొదటి పేజి (తరువాయి)

ఉపాధి హామీ చట్టం ప్రకారం వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తు చేశారు. కానీ నేడు దేశవ్యాప్తంగా శ్రామికులకు సగం రోజుల పని కూడా దక్కని దయనీయ పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు తగ్గించడం, బిల్లులు ఆపడం, చెల్లింపులు ఆలస్యం చేయడం ద్వారా పేదలను ఆకలిచావుల వైపు నెట్టేస్తోందని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. అర్హత కలిగిన పేదల జాబ్ కార్డులను ఎటువంటి నోటీసు లేకుండా తొలగించడం ఘోరమైన అన్యాయమని షర్మిల అన్నారు. కోట్లాది గ్రామీణ కుటుంబాలను ఉపాధి నుంచి దూరం చేయడమే కేంద్ర ప్రభుత్వ అసలైన లక్ష్యమని విమర్శించారు. కార్పొరేట్ వర్గాలకు వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్న కేంద్రం, పేదల కోసం ఖర్చు చేయాల్సిన నిధులను కత్తిరించడం దుర్మార్గమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గ్రామ స్థాయిలో చట్ట మార్పుల పేరుతో ఉపాధి హామీ పథకాన్ని ఖాళీ చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇది పేదలపై నేరుగా చేసిన దాడిగా అభివర్ణించారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం తీసుకువచ్చిన చారిత్రాత్మక చట్టమని, దాన్ని తుడిచిపెట్టే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉధృతం చేస్తామని షర్మిల హెచ్చరించారు. పేదల హక్కుల కోసం రోడ్డెక్కి పోరాడుతామని, అవసరమైతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కె.ఎస్. షానవాజ్, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి నరేష్ పాల్గొన్నారు. శ్రామికులకు భరోసా ఇచ్చే విధంగా కె.ఎస్. షానవాజ్ గునపం పట్టి మట్టి తవ్వి ఉపాధి పనుల్లో పాల్గొన్నారు. ఉపాధి హామీ పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా



(మొదటి పేజి (తరువాయి)

సిజేరియన్ డెలివరీలు కూడా ఆసుపత్రిలోనే సురక్షితంగా నిర్వహిస్తున్నామని, గర్భిణీ పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారినప్పుడే ఇతర పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నామని వివరించారు. పూర్తిస్థాయిలో ఆసుపత్రిలోనే డెలివరీలు నిర్వహిస్తూ, వారంలో ఒక రోజు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్నపిల్లల వైద్యుడు అందుబాటులో ఉండడంతో అప్పుడే పుట్టిన శిశువుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎక్స్‌రే పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండటంతో ఖచ్చితమైన వైద్య నిర్ధారణ సాధ్యమవుతోందన్నారు. మొత్తం ఎనిమిది మంది వైద్యాధికారులు విధులు నిర్వహిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నిరంతరంగా వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. రాత్రి వేళల్లో కూడా వైద్యులు అందుబాటులో ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందుతున్నాయన్నారు. ఆసుపత్రిలో గతంలోలాగా విద్యుత్ సమస్యలు లేవని స్పష్టం చేశారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనం పూర్తిస్థాయిలో అప్పగిస్తే మరింత విస్తృతంగా వైద్య సేవలు అందించగలమని వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లుల జాప్యం కారణంగా పనులు పూర్తికావడంలో ఆలస్యం జరుగుతున్నట్టు సమాచారం. ఆసుపత్రిలో దంత వైద్యుడు ఉన్నప్పటికీ అవసరమైన పరికరాలు, అదనపు టెక్నీషియన్ లేకపోవడంతో ప్రస్తుతం కేవలం పళ్ళు తొలగించే సేవలకే పరిమితమవుతోంది. అలాగే కంటి వైద్య విభాగం ఏర్పాటు చేస్తే వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని సేవలు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారానే అందే అవకాశం ఉంటుందని స్థానికులు ఆశిస్తున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో వుండాల్సిన నర్సింగ్ స్టాఫ్ పూర్తీ స్థాయిలో ఏర్పాటు చేయాల్సివుంది. ఆసుపత్రిలో ప్రస్తుతం వున్న వైద్యులందరూ సామాజిక స్పృహ, సేవాభవాం కలిగిన వారై వుండటంతో వ్యాధులతో వచ్చిన వారికి ధైర్యం ఇచ్చి, నాణ్యమైన వైద్య చికిత్సలు అందజేసి, భరోసా కల్పిస్తూ ఆరోగ్యంగా బయటికి పంపే ఆలయంగా నల్లమాడ సీహెచ్‌సీ మారుస్తున్నారు.

# ఇక అన్నీ ఉమ్మడి అజెండాతోనే

(మొదటి పేజి (తరువాయి)

మాత్రమే కాకుండా ప్రభుత్వ స్థాయిలోనూ సమన్వయం మరింత బలోపేతం చేయాలని చంద్రబాబు--పవన్ అభిప్రాయపడ్డారని సమాచారం. రానున్న రోజుల్లో మూడు పార్టీలు కలిసి సంయుక్త కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లోకి ఉమ్మడి సందేశం తీసుకెళ్లడం, పాలనపై నమ్మకాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఇదే సమయంలో ఏపీ రాజకీయాలను ఉత్కంఠకు గురిచేస్తున్న రాజ్యసభ ఎన్నికల అంశం కూడా ఈ భేటీలో ప్రధాన చర్చాంశంగా మారింది. ఈ ఏడాది జూన్ నెలలో ఏపీ నుంచి మొత్తం నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. వైసీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్ పదవీకాలం ముగియనుండగా, టీడీపీకి చెందిన సానా సతీష్ పదవీకాలం కూడా ముగియనుంది. పస్తుత శాసనసభ బలాబలాల ప్రకారం ఈ నాలుగు రాజ్యసభ సీట్లు కూటమి ఖాతాలోకే వెళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ సీట్ల పంపకం ఏ విధంగా ఉంటుందన్నదే రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది. ఇప్పటికే జరిగిన రెండు విడతల రాజ్యసభ ఉపఎన్నికల్లో టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు దక్కించుకున్నాయి. కానీ కీలక భాగస్వామి అయిన జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో ప్రాతినిధ్యం దక్కకపోవడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఈసారి జనసేనకు పెద్దల సభలో అవకాశం కల్పించాలన్న అంశం చంద్రబాబు--పవన్ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి ఐక్యతను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే మూడు పార్టీలకు సముచిత ప్రాతినిధ్యం అవసరమన్న అభిప్రాయం కూడా వ్యక్తమైనట్లు తెలుస్తోంది.

# క్యాన్సర్‌పై అవగాహన అవసరం

హైదరాబాద్ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :

క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం,



వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

# లోక్ సభలో విపక్షసభ్యుల ఆందోళన



న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :

విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది. దీంతో విపక్ష సభ్యులు పార్లమెంటు మెట్ల వద్ద ప్లకార్డులతో నిరసనకు దిగారు. మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే మళ్లీ గందరగోళం తలెత్తింది. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు సభలో సమాధానం ఇస్తానని కేంద్ర మంత్రి పీయూష్ గెయల్ చెప్పడంతో సభ రెండోసారి వాయిదా పడింది. తిరిగి 2 గంటలకు సభ ప్రారంభం కాగానే పీయూష్ గోయల్ మాట్లాడుతుండగా.. 8 మంది ఎంపీలను సమావేశాల నుంచి బహిష్కరించడంపై స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలకు సభ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభమై మోదీ ప్రసంగించాల్సి ఉండగా దీనికి ముందే స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# మణిపూర్ సిఎంగా యమునా ఖేంచంద్

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత




ఇంఫాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :

మణిపూర్ ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ఖేమ్‌చంద్ సింగ్ చేత.. ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే ఎల్.డిఖో డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గతేడాది మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను బుధవారం ఎత్తివేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆ వెంటనే ముఖ్యమంత్రిగా యుమునాం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ సింగ్‌ను ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఎన్నుకున్నారు. 2023లో మే మాసంలో జాతుల మధ్య ఘర్షణల కారణంగా మణిపూర్ రాష్ట్రం అట్టుడికింది. దాంతో 250 మందికి పైగా ప్రజలు మరణించారు. వేలాది మంది రాష్ట్రం విడిచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆ తర్వాత అంటే.. ఈ ఘర్షణలు చోటుచేసుకున్న దాదాపు తొమ్మిది నెలల అనంతరం బీరెన్ సింగ్.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంకోవైపు ప్రస్తుత సీఎం ఖేమ్‌చంద్ సింగ్.. 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత బీరెన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని మైతేయిలు, కుకీలు, నాగాలతో ఖేమ్‌చంద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఆయనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# బడ్జెట్‌పై ఫోకస్

(మొదటి పేజి (తరువాయి)

కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల అభివృద్ధిపైనా ఈ బ్జడెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్జడెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం (ఫిబ్రవరి 3) చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

# బిజెపికి బూస్ట్

(మొదటి పేజి (తరువాయి)

వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల పక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# తీపి కబురు

(మొదటి పేజి (తరువాయి)

సమావేశంలో మంత్రి డీవీవీ స్వామి ఉద్యోగుల రేషనలైజేషన్, పదోన్నతులు, మూడంచెల వ్యవస్థ అమలుపై సమగ్రంగా చర్చించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల పనితీరుపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి జిల్లాకు ఒక అధికారి, ప్రతి మండలానికి ఒక అధికారి చొప్పున డిప్యూటేషన్‌పై నియమించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేలా ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. మరోవైపు గిరిజన ప్రాంతాల్లో ఆధార్ నమోదు సమస్యలు లేకుండా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ప్రజల్లో సంతృప్తి పెంపే లక్ష్యంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఈ సందర్భంగా తెలిపారు.

# స్కూళ్లు, హాస్టళ్లలో సురక్షిత మంచి నీరు

(మొదటి పేజి (తరువాయి)

సహా అన్ని రంగాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని వారికి చంద్రబాబు స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి లింక్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాగా, 814 హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ఎ÷--లాంట్లను ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబుకు ఉన్నతాధికారులు వివరించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరో బీహార్‌లా ఏపి

(మొదటి పేజి (తరువాయి)

ఆరోపించారు. ఇలాంటి అరాచక పరిపాలన రాష్ట్రంలో ఇంతకుముందెన్నడూ లేదు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మరో బీహార్ లాగా మారిపోతుందన్నారు. రూల్ ఆఫ్ లా అనేది స్థాపించకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండవు అని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. మోహన్ బాబు యూనివర్సిటీ ఓ సేవా సంస్థ కింద రిజిస్టరయ్యి ఉందని, కానీ కోట్ల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేయడమేంటి ? అని ప్రశ్నించారు. ' మీ చేతుల్లోనే ఉందా చట్టం.. మీదేనా రాజ్యం ' అని ధ్వజమెత్తారు. బౌన్సర్లను యూనివర్సిటీలోనికి ఎలా అనుమతిస్తారు ? అని నిలదీశారు. మోహన్ బాబు జీవితంలో విలన్ లాగ ప్రవర్తిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని, తగిన బుద్ధి చెబుతారని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు.

# మోహన్‌బాబు వర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :

సినీనటుడు మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి బాలాజీ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు నేతలు రుయా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థి యువ నాయకులను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మురళి మాట్లాడుతూ గత కొంతకాలంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల యూనివర్సిటీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో. ఓ విద్యార్థి మరణం పలు అనుమానాలను కలిగిస్తోందని అన్నారు. పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి నిజా నిజాలు వెల్లడి చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులకు కడుపు శోకాన్ని మిగల్చకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కందారపు మురళి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ బ్లాక్ చేయడంతో ప్రియుడిని చంపిన ప్రియురాలు

రాయపూర్ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :

ప్రియుడు తన ఫోన్ నెంబర్ బ్లాక్ చేశాడన్న కోపంతో ఓ యువతి దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపేసింది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బిలాస్‌పూర్‌కు చెందిన 25 ఏళ్ల కమ్తా ప్రసాద్ సూర్య వంశీతో ఆరు నెలల క్రితం అతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో 22 ఏళ్ల రోషిణికి పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది. కలిసి తిరిగే వారు.. ఫోన్‌లో గంటలు, గంటలు మాట్లాడుకునే వారు. అయితే, గత మూడు రోజుల నుంచి ప్రసాద్ వింతగా ప్రవర్తించటం మొదలెట్టాడు. రోషిణి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో రోషిణి తీవ్ర ఆగ్రహానికి గురైంది. అతడు వేరే అమ్మాయితో తిరుగుతున్నాడేమోనన్న అనుమానం వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం కత్తి తీసుకుని ప్రసాద్ ఉండే ఇంటి దగ్గరకు వెళ్లింది. ప్రసాద్ తలుపు తెరవగానే అతడి మొబైల్ ఫోన్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. అతడు ఇందుకు ఒప్పుకోలేదు. ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. కట్టలు తెంచుకున్న కోపంతో రోషిణి ప్రసాద్‌పై కత్తితో దాడి చేసింది. నేరుగా అతడి గుండెపై పొడిచింది. ప్రసాద్ గట్టిగా అరవటంతో లోపల ఉన్న ఫ్రెండ్ బయటకు వచ్చాడు. ప్రసాద్ నేలపై రక్తపు మడుగులో పడిపోయి ఉన్నాడు. ఆ ఫ్రెండ్ వెంటనే ప్రసాద్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రసాద్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితురాలు రోషిణిని అరెస్ట్ చేశారు.



రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్చార్జి గుమ్మడి ఈశ్వర్, తహసీల్దారు పుణ్యవతి

# పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ

*యువనేత గుమ్మనూరు ఈశ్వర్..*

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గుత్తి మండలం తొండపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి , పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయనకు ముందుగా తొండపాడు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం యువనేత ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులను దృష్టిలో పెట్టుకొని రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఫోటో కాకుండా రాజముద్ర కలిగినటువంటి పాస్ పుస్తకాలను రైతులకు అందించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్ ఫోటో పెట్టుకుని పంపిణీ చేయడం జరిగినది. అలాకాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజముద్ర కలిగినటువంటి పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం లాగా కాకుండా కూటమి ప్రభుత్వం రాజముద్ర కలిగినటువంటి పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం మాకు చాలా సంతోషకరంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గుత్తి మండల ఎమ్మార్వో శ్రీమతి పుణ్యవతి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కుల చెరువు ప్రతాప్, తొండపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిన్న రంగారెడ్డి యాదవ్, మండల కమిటీ అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య యాదవ్, తొండపాడు డీలర్ దేగ మద్దిలేటి , రైతులు గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కామితార్ధద మహాగణపతి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
నగరంలోని పి టి సిలో కొలువైన కామితార్ధద మహాగణపతి ఆలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో గణపతి హోమం, నవగ్రహ శాంతి లక్ష్మీ నరసింహ రుద్ర హోమాలు, గాయత్రి దేవి మూల మహా మంత్రం జపాలు అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు సాయంత్రం ప్రదోషకాల పూజలు, దీక్ష హోమం వాస్తు హోమం శాంతి హోమాలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ఆలయంలో కొలువైన గణపతి



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు. పూజలు చేస్తున్న దృశ్యం

# రాష్ట్ర స్థాయి ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు ప్రారంభం

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్..**

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గుత్తి మండలం తొండపాడు గ్రామంలో శ్రీ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి ఎద్దులు రాతిదూలం లాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుత్తి , పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్‌ను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్



గ్రామస్తులకు అభివాదం తెలుపుతున్న గుమ్మనూరు ఈశ్వర్ తదితరులు



తొండపాడు గ్రామంలో రాతి దూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

మాట్లాడుతూ ప్రాచీన పద్ధతులను పాటిస్తూ తొండుపాడు గ్రామం నందు ఈ రాతి దూలం లాగుడు పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు రాతి దూలం పోటీలలో గెలుపొందిన జతలకు మొదటి బహుమతిగా గుమ్మనూరు ఈశ్వర్ ఒక లక్షా వెయ్యినూట16లు మొదటి బహుమతిగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండపాడు గ్రామ ప్రజలు మరియు గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఉపాధి హామీకి మోడీ ప్రభుత్వం తూట్లు

**సిపిఐ నాయకులు..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
ఉపాధి హామీకి మోడీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని సిపిఐ నాయకులు ఆరోపించారు. సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దవడుగురులోని వీరభద్ర స్వామిగుడి వద్ద జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.టీ రంగయ్య. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి అన్నగిరి పద్మావతి ఆధ్వర్యంలోఉపాధి పనులు వద్ద ప్రచారం నిర్వహిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి జిల్లా అధ్యక్షులు టీ రంగయ్య మహిళసమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి. ఏ పద్మావతి మాట్లాడుతూ
దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చింది అన్నారు. ఈ పథకానికి 'విబి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.
పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం అని అన్నారు. ఉపాధి



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమము మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మంచి నీళ్ల పార్వతి ప్రసాద్.సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్. సిపిఐ సినియర్ నాయకులు. సూర్యనారాయణరెడ్డి. తాడిపత్రి మండలకార్యదర్శి నా గరంగయ్య. పెద్దపప్పురు మండలకార్యదర్శి పురుషోత్తం. సిపిఐ నాయకులు హుసేన్ ఫిరా. నాగేంద్ర. ఆదినాయణ. నాగరాజు. ఓబిరెడ్డి.కృష్ణ నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ నాయకులు




ఈఎన్ఆర్ అమలుపై వైద్యులు సాయి సుమంత్ రెడ్డితో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహెర్

# ఈహెచ్ఆర్ అమలుపై వైద్యాధికారులతో సమావేశం

*అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్..*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
ప్రభుత్వ వైద్యశాలల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) అమలుపై సాధ్యాసాధ్యాలపై ట్రైనీ అసి స్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్ ఆధ్వర్యంలో బుధవారం యాడికి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారులు సమావేశమయ్యారు. ఈహెచ్ఆర్ అమలులో యాడికి ప్రభుత్వ వైద్యశాలను పైలట్ ప్రాజెక్ట్ ఎంపికచే శారు. ఈహెచ్ఆర్ ఎంతవరకు అమలుచేయవచ్చు, దీనిపై అవగాహణ చర్యలు అమలులో అవరోధాలు వంటి విషయాలు చర్చించారు. ఈహెచ్ఆర్ అమలైతే ప్రతి రోగికి ఒక ఐడీనెంబర్ కేటాయింపు, కేస్ స్టడీ లాంటి అన్ని వివరాలు అందులో నమోదుచేస్తారు. చికిత్స కోసం రాష్ట్రంలోని ఏ వైద్యశాలకు వెళ్లినా పేషంట్ వివరాలు, రోగాలు గతంలో తీసుకున్న వైద్య చికిత్స లాంటి వివరాలన్ని ఇందులో నమోదై ఉంటాయి. పైలెట్ ప్రాజెక్ట్ ఎంపికైన యాడికి ప్రభుత్వ వైద్యశాలలో ఈహెచ్ఆర్ అమలు అయితే రోగులకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్. డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి. పాల్గొన్నారు.



వైద్యులు సాయి సుమంత్ రెడ్డితో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్

# కోన ఉప్పలపాడులో కేబుల్ వైర్ చోరీ

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
యాడికి మండలం కోన ఉప్పలపాడు గ్రామంలో గుర్తుతెలియని దొంగలు మోటర్ కేబుల్ వైర్ చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. రైతులు సుంకర రఘు.నాయనూర్ రమేష్‌తో పాటు మరి కొంతమంది రైతుల బోర్ మోటార్ కేబుల్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకుని పోయారు. తమకు న్యాయం చేయాలని రైతులు తెలిపారు.




విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్ ప్రీతి, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ సూపర్వైజర్ శర్మాస్ వలి

# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

**పెద్దపప్పూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పెద్దపప్పూరు జూనియర్ కాలేజీ విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతీ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు, ఆహరంలో మార్పులు, ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ కావడం, పురుగు మందులు ఎక్కువగా వినియోగించుచుండటం, పర్యావరణ కాలుష్యం, మద్యపానం, పొగాకు ఉత్పత్తులు ఎక్కువగా వినియోగించడం, ఆహరంలో కలర్స్ వినోగించడం, జంక్ ఫుడ్స్ తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, ఓబేసిటి, జన్యులోపాలు, వంశపారాంపర్యం లాంటివి క్యాన్సర్ వ్యాదికి ప్రధాన కారణం గురించి వివరించారు. కాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడం,
స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం. సర్వికల్ కాన్సర్ రాకుండా వ్యాక్సిన్ తీసుకోవడం గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 2022 సంవత్సరంలో రెండు కోట్ల మందికి క్యాన్సర్ రాగా అందులో సుమారు పది లక్షల మంది చనిపోయారని, భారతదేశంలో 2020 సంవత్సరంలో 13 లక్షల 92,000 మందికి క్యాన్సర్ రాగా 2021లో 14,26,000 మందికి 2022 సంవత్సరంలో 14 లక్షల 61 వేల మందికి క్యాన్సర్ వ్యాధి సోకిందన్నారు. మరణాలను చూస్తే 2018 సంవత్సరంలో ఏడు లక్షల 33,000 మంది చనిపోయారన్నారు. 2022లో ఎనిమిది లక్షల 8000 మంది చనిపోయారని, అదే 2026 సంవత్సరం నాటికి 20 లక్షల మంది చనిపోతారని అన్నారు. జీవనశలిలో మార్పు ఆహార తీసుకోవడంలో మార్పులు శారీరక వ్యాయామం తప్పనిసరిగా, మంచి అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ , సూపర్వైజర్ శర్మాస్ వలి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

# "మన ఊరు మన జెండా" కార్యక్రమం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడంలో భాగంగా "మన ఊరు మన జెండా" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. రాయలసీమ జోన్ పర్యటనలో భాగంగా బుధవారం గుత్తిలో బిజెపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కర్నూలు జిల్లాలో కార్యక్రమాలు ముగించుకుని సత్యసాయి జిల్లా పర్యటన వెళ్లు మార్గమధ్యంలో ఆయన గుత్తి పట్టణంలోని బిజెపి రాయలసీమ జోన్ కిసాన్ మోర్చా ఇన్చార్జి తెగదొడ్డి తిమ్మారెడ్డి నివాసానికి చేరుకున్నారు. తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా స్థానిక కిసాన్ మోర్చా, బిజెపి నాయకులు కార్యకర్తలో పార్టీ స్థితిగతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు డి బి రంగరాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, డి నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల రంగస్వామి రెడ్డి, పటేల్ మోహన్ రెడ్డి, మూలింటి బాలకృష్ణ, నాగేపల్లి లక్ష్మయ్య బండి జనార్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ కె.వి.ప్రసాద్ కలిశారు



బిజెపి కిషన్ మోర్చా నాయకులు తెగదొడ్డి తిమ్మారెడ్డి గృహంలో సమావేశమైన బిజెపి రాష్ట్ర నాయకులు



అనుమానితులను పరీక్షిస్తున్న డాక్టర్ శ్రీవాణి. డిపిఎమ్ఓ రామచంద్ర

# కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

*డీపీఎంఓ రామచంద్ర..*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
పుట్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టువ్యాధి నిర్మూలన స్పర్శ అవేర్నెస్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం పుట్లూరు వైద్య అధికారి. శ్రీవాణి. డిపిఎమ్ఓ రామచంద్ర నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం, చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవటం కుష్టు వ్యాధి లక్షణాలు అన్నారు. కుష్టువ్యాధి ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వైద్యసేవలపై ప్రజలకు వివరించారు . అనంతరం గ్రామంలో టి అనుమానం ఉన్న వారిని పరీక్షించి 8 మందికి లెప్రెసి ఎంసిఆర్ చెప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ వాణి. డిపిఎమ్ఓ రామచంద్ర. ఎం పి హెచ్ ఎస్ కిరణ్. ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



పుట్లూరులో కుష్టువ్యాధి అనుమానం ఉన్న వ్యక్తులకు లేప్రెసి ఎంసిఆర్ చెప్పులు అందిస్తున్న డాక్టర్ శ్రీవాణి . డిపిఎమ్ఓ రామచంద్ర.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్..**

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గుత్తి మండల పరిధిలోని ఇసురాళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ ను బుధవారం గుత్తి , పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ గదులను తనిఖీ చేసి విద్యార్థులు మౌలిక వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు,అనంతరం హాస్టల్ విద్యార్థులు మాట్లాడుతూ తమ గదులకు వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో కనీసం ఫ్యాన్లు కూడా సరిగా లేవని పడుకోవడానికి బెడ్లు లేవని అలాగే హాస్టల్ గదులు సరిగా



ఇసురాళ్లపల్లిలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కులచెరువు ప్రతాప్



సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్

లేవని గుమ్మనూరు ఈశ్వర్‌కి తెలియజేశారు. దీంతో గుమ్మనూరు ఈశ్వర్ స్పందించి కాంట్రాక్టర్‌కి ఫోన్ చేసి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు కచ్చితంగా మౌలిక వసతులు అన్ని కల్పించాలన్నారు. ఈసారి మళ్లీ తనిఖీకు వస్తానని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు అండగా ఉండి వారికి కచ్చితంగా సరైన సదుపాయాలు అందిస్తామని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుత్తి మండల మరియు పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ఇసురాళ్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడీ హయాంలో ఉపాధికి గ్రహణం

## పలుగు,పారపట్టి కూలీలతో కలిసి పని.. విబి గ్రామ్ జి పేదల పొట్ట కొట్టే చట్టం .. ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల..

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. సత్యసాయి జిల్లాలో కొనసాగుతున్న మన్రేగా పరిరక్షణ యాత్రలో భాగంగా బుధవారం రాఘవంపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఉపాధి హామీ కూలీలతో మమేకమై స్వయంగా


ఉపాధి కూలీలతో సమావేశమైన ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి

పలుగు, పార పట్టి మట్టెత్తుతూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం హక్కుగా అమలైందని, మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత పథకానికి గ్రహణం పట్టించారని ఆరోపించారు. విబి గ్రామ్ జి చట్టం ద్వారా రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతూ పేదల ఉపాధిని దెబ్బతీస్తున్నారని, పని గంటలను 7 నుంచి 12కు పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దాదాపు 50 లక్షల జాబ్ కార్డులు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పని రక్షణ పోరాటంలో ఉపాధి కూలీలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ వినయ్ కుమార్,ఎస్సీ జన సంఘం నాయకులు వైయస్ షర్మిల రెడ్డికి చేనేత, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు, ఆత్మహత్యల ఘటనలపై వివరాలను కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రావువంపల్లి గ్రామానికి విచ్చేసిన వైఎస్ షర్మిల రెడ్డిని గౌరవిస్తూ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ కూడా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని పథకం పేరు మార్పును కచ్చితంగా ఖండిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎనుముల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చైతన్య, సిహెచ్ వినోద్ కుమార్, ఎన్ఎస్యుఐ నాయకులు అజయ్, ఓబులేష్, నవీన్ సాయి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బహుజన్ పార్టీ నాయకులు, ఎస్సీ జన సంఘం నాయకులు మల్యవంతం రాంప్రసాద్, సోమనాథ్, చంద్ర, నిడిగల్లుదను, సాకే కుల్లాయప్ప పాల్గొన్నారు.


ఉపాధి పనులలో పలుగు పట్టిన ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి


బత్తలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న హరీష్ బాబు,తదితరులు

# విక్షిత్ భారత్- రోజ్ గార్, అజివికా మిషన్ అవగాహన సదస్సు ఏర్పాట్ల పరిశీలన

*6న మంత్రి సత్యకుమార్ యాదవ్ రాక..*
*మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు..*

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండల కేంద్రంలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న విక్షిత్ భారత్--రోజ్‌గార్, అజీవికా మిషన్ గ్రామీణ పథకం అవగాహన సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహనాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని సందర్శించి, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, విద్యుత్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు హరీష్ బాబు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విక్షిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న రోజ్‌గార్, అజీవికా మిషన్ పథకాలు పేదలు, యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ పథకాలపై గ్రామీణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. యువతకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశమని అన్నారు. ఈ అవగాహన సదస్సులో రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ నెట్టెం రమణ, బీజేపీ నాయకులు వీరనారప్ప, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఎం. చెర్లోపల్లి వెంకటేష్ రెడ్డి, కావేటి మల్లికార్జున, సురేంద్రతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తొలి దశలోనే క్యాన్సర్‌ను నయం చేయవచ్చు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం తెలిపారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యసాయి జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పుట్టపర్తిలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు భయపడకుండా క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
క్యాన్సర్‌తో పాటు రక్తపోటు, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు మొదటి దశలో గుర్తిస్తే నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అసంక్రమిత వ్యాధులు క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన వారిలో అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌కు సంబంధించి జిల్లా స్థితిగతులను అధికారులు వెల్లడించారు. జిల్లా లక్ష్య జనాభా 16,04,565 కాగా ఇప్పటివరకు 3,41,441 మందికి స్క్రీనింగ్ పూర్తయ్యిందని తెలిపారు.


పుట్టపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు రక్తపోటు కేసులు 60,144, షుగర్ కేసులు 43,008, నోటి క్యాన్సర్ అనుమానిత కేసులు 186, స్తన క్యాన్సర్ అనుమానిత కేసులు 199, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానిత కేసులు 162 గా నమోదైనట్లు అధికారులు తెలిపారు..
ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రామ్ నిర్వహణ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్, అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సునీల్, వ్యాధి గణాంక నిపుణుడు బాలాజీ నాయక్, పుట్టపర్తి పట్టణ వైద్యాధికారి డాక్టర్ భావ్య, ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వీరమ్మ, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి పొరకల వన్నప్ప, పుట్టపర్తి, బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఎనుములపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.
ర్యాలీ సందర్భంగా రక్తపోటు, షుగర్, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, పొగాకు వినియోగం నివారించడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న అసంక్రమిత వ్యాధులు క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను వినియోగించుకుని ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.


మానవహారంగా ఏర్పడిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుమ, జడ్పిటిసి అనంతరాజు

# శివరం పంచాయతీలో కొత్త బోరు ఏర్పాటు

## తాగునీటి కొరత తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండల పరిధిలోని శివరం పంచాయతీ సున్నకల్లహట్టి గ్రామంలో తాగునీటి కొరత సమస్య గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తక్షణమే స్పందించి బోర్ వేయించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అమరాపురం మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మండల సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చన్నప్ప, పంచాయతీ కో కన్వీనర్ మంజు తారక్, జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ , డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, రఘు , గురువప్ప ,ఆలదపల్లి మాజీ సర్పంచ్ పాండు తదితరులు పాల్గొన్నారు. సున కలహట్టి గ్రామ ప్రజలు, నాయకులు మండల నాయకులకు శాలువాలు,సన్మానం చేశారు . శివరం పంచాయతీ కూటమి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. నీటి ఎద్దడి తీర్చిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



మండల తెలుగుదేశం నాయకులకు సన్మానం చేస్తున్న దృశ్యం


నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ వద్ద పూజలు చేసి నీటిని సరఫరా చేస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహా మూర్తి, మండల్ సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు

# 2029 ఎన్నికల్లో జగన్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

## నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప.. జడ్పీటీసీ అనంతరాజు ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ని గెలుయించుకొని ముఖ్యమంత్రిగా చేసుకొందామని నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, జడ్పీటీసీ అనంతరాజు పేర్కొన్నారు. బుధవారం ఎంపీపీ వైస్ ఎంపీపీ ల ఎన్నికలు అనంతరం వారు విలేకరుల సమావేశం లో మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ సుమ వైస్ ఎంపీపీ లు లింగరాజు, సౌమ్య చేత ఎన్నికల అధికారి రామకృష్ణయ్య ప్రమాణం చేయించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో కొత్తగా ఎన్నికైన పాలక వర్గాన్ని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అక్కడి నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప, స్థానిక జెడ్పిటిసి సభ్యుడు అనంతరాజు, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, గుడిబండ జడ్పిటిసి సభ్యుడు భూతరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, నియోజకవర్గ జేసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, న్యాయవాది రంగనాథ్, మాజీ మండల అధ్యక్షులు తిమ్మప్ప,సర్పంచులు,రాజన్న వైస్ సర్పంచ్ రవికుమార్ వైసిపి మండల ప్రధాన కార్యదర్శి,మంజునాథ్ నాయకులు ఎరగుంటేశ్వర, మంజునాథ్, రాజశేఖర్ స్థానిక మండల నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కొత్త పాలకవర్గాన్ని సన్మానించిన నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీపీ సుమ, జెడ్పిటిసి అనంతరాజు, నాయకులు
రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

# ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను బుధవారం ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డి.ఎల్.డి.ఓ రామకృష్ణయ్య, తహసీల్దార్ షేక్షావలి, ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. 11 మంది ఎంపీటీసీలకు గాను 8 మంది ఎంపీటీసీలు హాజరైయారు. ఎంపీటీసీలు కవిత, నాగరాజు, రత్నము ఎన్నికలకు గైర్హజైయ్యారు. తొలుత ఎంపీపీ ఎన్నికలు జరపగా హులికుంట ఎంపీటీసీ సుమను జగదీష్ బాబు ప్రతిపాదించగా ఎంపీటీసీ లింగరాజు బలపరచారు. మిగతా 7 మంది చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మెజారిటీ సభ్యుల కోరిక మేరకు హూలికుంట పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు సుమను మండల పరిషత్ అధ్యక్షురాలుగా,గుడ్డుగురికి పంచాయతీ ఎంపీటీసీ లింగరాజును వైస్ ఎంపీపీ-1గా, రొళ్ల-1 ఎంపీటీసీ సౌమ్యను వైస్ ఎంపీపీ-2గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీపీ సుమ, వైస్ ఎంపీపీలుగా ఎన్నికైన లింగరాజు, సౌమ్యకు డిఎల్‌డిఓ రామక్రిష్ణయ్య, డిక్లరేషన్ పత్రాలు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మడకశిర అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం రూరల్ సి ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో గుడిబండ ఎస్ ఐ రాజకుల్లాయప్ప, అమరాపురం ఎస్ ఐ, ఎ ఎస్ ఐ హిదాయాతుల్లా, బషీర్ పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.


ఎంపీపీగా ఎన్నికైన సుమకు డిక్లరేషన్ అందిస్తున్న అధికారులు


*మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికైన సుమ*
*వైస్ ఎంపీపీ -1గా ఎన్నికైన లింగరాజు*
*వైస్ ఎంపీపీ-2గా ఎన్నికైన సౌమ్య*

***మండల అభివృద్ధికి కృషి చేయండి***
***ఎంపీడీఓ నాగేశ్వరావు***

నూతనంగా ఎన్నికైన మండల పరిషత్ కార్యవర్గానికి డిఎల్ డి ఓ రామక్రిష్ణయ్య,ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి, తహసీల్దార్ షేక్షావలి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేయాలని తాము కూడా మండల అభివృద్ధి సాయశక్తుల కృషి చేస్తామన్నారు.


చేతులెత్తి మద్దతు తెలుపుతున్న ఎంపీటీసీలు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గంతో అధికారులు ,ఎంపీటీసీలు



వైసీపీ గ్రామ విభాగాల కమిటీ ప్రతులను వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డికి అందజేస్తున్న దృశ్యం

# గ్రామస్థాయిలో వైసీపీ బలోపేతమే లక్ష్యం

### వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గ్రామస్థాయిలో వైసీపీని మరింత పటిష్టంగా నిర్మించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ బూత్ విభాగం తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డితో కలిసి బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో వైసీపీకి సంబంధించిన వివిధ విభాగాల గ్రామ కమిటీల ఏర్పాటు, బాధ్యతల కేటాయింపు, క్రియాశీల కార్యకర్తల గుర్తింపు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని నేతలు సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీపై నమ్మకాన్ని మరింత పెంచాలని అన్నారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలే వైసీపీకి బలమని, గ్రామస్థాయిలో ఐక్యతతో ముందుకు సాగితేనే రాబోయే రాజకీయ పోరాటాల్లో విజయాన్ని సాధించగలమని నేతలు అభిప్రాయపడ్డారు. యువత, మహిళలను పార్టీలో క్రియాశీలంగా భాగస్వాములుగా చేయాల్సిన అవసరాన్ని వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు హనుమప్ప, అంజినయ్య, వెంకటేష్, కాశిమన్న, నాగరాజు, హనుమంతు, రామాంజనేయులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

### జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వాల్మీకి లక్ష్మన్న..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వాల్మీకి లక్ష్మన్న పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడబూరు గ్రామంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ ఇన్‌చార్జి వాల్మీకి బి. లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేయడానికి నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర కీలకమని, ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు ఆయన ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉన్నందున రుణాంధ్రప్రదేశ్ నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి. బజారి, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్. హనుమేష్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి అలీబాషా, చెన్నారెడ్డి, సయ్యద్, గౌస్, ప్రభుదాస్, తాయన్న, జయపాల్, సుందరం, ఆంజనేయ, ఈరన్న, ఆనంద్, పవన్, వీరేష్, మహాదేవప్ప, సూరి, నరసింహులు, బొజ్జప్పతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న





జనసేన ఇన్‌చార్జ్ వాల్మీకి లక్ష్మన్నను సన్మానిస్తున్న మండల అధ్యక్షులు బజారి. నాయకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

# కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

**కడప (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచడానికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేయాలని జిల్లా ఎస్.పి గారు ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలను గుర్తించాలని జిల్లా ఎస్.పి గారు ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి కి సూచించారు.

# కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక వాయిదా

**మదనపల్లె (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నికకు ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో బుధవారం జరిగిన సమావేశం వాయిదా పడింది. గురువారం ఎంపీపీ ఎన్నిక నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా బి.అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్షినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా సూరపువారిపల్లి ఎంపీటీసీ అయిన రాధా ప్రదీప్ రెడ్డి ని తాత్కాలిక ఎంపిగా నియమించారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ పేర ఉపాధి పథకానికి తూట్లు

### కాంగ్రెస్ నేత ఆనందరాజు..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
దేశంలోని పేద కూలీలకు జీవనాధారంగా మారిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వికసిత్ భారత్ జీ రామ్ జీ పేరుతో నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు తీవ్రంగా విమర్శించారు. బుధవారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద కూలీలు, మహిళలు, దళితులు, గిరిజనులకు ఉపాధి లభిస్తోందని, అలాంటి పథకానికి పేరు మార్చడం వెనుక కూలీలకు ఉపాధి అవకాశాలను క్రమంగా తగ్గించాలన్న దురుద్దేశం దాగి ఉందని ఆయన ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు దేశంలోని పేదలతో విడదీయరాని సంబంధం కలిగినదని, ఆ పేరును తొలగించడం ద్వారా పథకపు ఆత్మను దెబ్బతీయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ లక్షలాది కుటుంబాలు ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నాయని, ఇప్పటికే పనిదినాలు తగ్గడం, కూలీలకు వేతనాల చెల్లింపులో జాప్యం వంటి సమస్యలతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో పథకానికి పేరు మార్చడం కాకుండా, పనిదినాలు పెంచి, వేతనాలను పెంచి, పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వికసిత్ భారత్ జీ రామ్ జీ అనే పేరు మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో నుంచి ఉద్యమాలు చేపట్టి పేద కూలీల హక్కుల కోసం పోరాడతామని ఆనందరాజు హెచ్చరించారు.

# కూరగాయల పంటల్లో పురుగుల నియంత్రణపై అవగాహన

### రైతులకు పలు సూచనలు ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో కూరగాయల పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్న చిగురు, కాయ తొలుచు పురుగులు, పండ్ల తొలుచు పురుగుల నియంత్రణపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు బనవాసి కేవీకే ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, నిపుణుల సూచనలను ఆసక్తిగా విన్నారు. ఈ సందర్భంగా బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సబ్జెక్ట్ స్పెషలిస్ట్ (హార్టికల్చర్) వై. మౌనిక మాట్లాడుతూ వంకాయ పంటలో చిగురు, కాయ తొలుచు పురుగుల వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయని తెలిపారు. వాటి నివారణకు సమగ్ర పురుగు నియంత్రణ పద్ధతులు అనుసరించాలని సూచించారు. అందులో భాగంగా ఎకరానికి నాలుగు ఫెరోమోన్ ఉచ్చులు ఏర్పాటు చేయడం ద్వారా పురుగు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే అవసరాన్ని బట్టి లీటరు నీటికి 1 మి.లీ. ప్రొఫినోఫాస్ కలిపి పిచికారీ చేయాలని వివరించారు. అదేవిధంగా బెండి పంటలో పండ్ల తొలుచు పురుగు నియంత్రణకు స్పైనోసాడ్ 0.5 మి.లీ.తోపాటు వేపనూనె 5 మి.లీ.ని ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రసాయనాల వినియోగంలో మోతాదులు తప్పనిసరిగా పాటించాలని, రక్షణ పరికరాలు ఉపయోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మండల అధికారిణి అపర్ణ, వ్యవసాయ మండల అధికారిణి సుచరిత పాల్గొని పంటల సంరక్షణ, సేంద్రియ రసాయన పద్ధతుల సమతుల్య వినియోగం, సమయానికి పిచికారీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యక్షంగా చర్చించి, వాటికి తగిన పరిష్కారాలను సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులు మాట్లాడుతూ కూరగాయల పంటల్లో పెరుగుతున్న పురుగు సమస్యలకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, నిపుణుల సూచనలు అనుసరిస్తే ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, హార్టికల్చర్ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



కూరగాయల పంటల సాగుపై వివరిస్తున్న కేవీకే అధికారిణి మౌనిక

# విద్యుత్ వినియోగదారులకు తీపి కబురు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక ఊరటనిచ్చింది. 'విద్యుత్ సవరణ నిబంధనలు-2024' ప్రకారం ఇకపై ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే మెట్రో నగరాల్లో 3 రోజులు, మున్సిపాలిటీల్లో 7 రోజులు, పల్లెల్లో 15 రోజుల్లోగా కొత్త కనెక్షన్ ఇవ్వడం తప్పనిసరి. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పారదర్శకతను పెంచారు. జాప్యం జరిగితే ఆటోమేటిక్ గా ఉన్నతాధికారులకు సమాచారం వెళ్లేలా వ్యవస్థను రూపొందించారు. రేపటి నుంచే ఈ నిబంధనలు అమలు కానున్నాయి.

# 6 వరకూ ఆధార్ క్యాంపులు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈ నెల 6 వరకూ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. 15 నుంచి 17 ఏళ్ల మధ్య వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ పేర్కొంది.
అలాగే ఈ నెల 16 నుంచి 20 వరకు మరో విడత పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనట్టు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

# రమణీయం శ్రీ విశ్వశివలింగేశ్వర స్వామి రథోత్సవం

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కోసిగి మండల పరిధి అగసనూరు గ్రామంలో శ్రీ విశ్వశివలింగేశ్వర స్వామి రథోత్సవం బుదవారం నాడు కన్నుల పండువగా జరిగింది . దేవాలయం ప్రధాన అర్చకులు గుడి ఈరన్న ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచి హోమంతో మొదలై జలభిషేకం, అభిషేకం, కుంకుమార్చన, గాంధాభిషేకం, ఆకుపూజ, హోమ పూజ వంటి విశేష పూజలతో పాటు పెద్ద ఎత్తున పూలమాలలతో స్వామివారిని అలంకరించారు. స్వామివారి జాత్ర సందర్భంగా దేవాలయాన్నీ పచ్చని తోరణాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రథోత్సవంలో భాగంగా అన్ని రకాల పార్టీ నాయకులు ఉదయం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహ మూర్తులను రథోత్సవంలో ఉంచి డొళ్ళు, మేళతాలతో ఊరేగింపుగా శివస్వాములు మరియు భక్తుల ఓం నమశ్శివాయ అనే ధ్వనులు నడుమ రథోత్సవం ఎదురు బసవన్న గుడి వరకు ముందుకు సాగింది. రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. రథోత్సవం అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీ విశ్వ శివలింగేశ్వర స్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# కన్నుల పండువగా రేణుక యలమ్మ పల్లకోత్సవం

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కోసిగి గ్రామ ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవమైనటువంటి రేణుక యల్లమ్మ దేవి పల్లకోత్సవం పూజారి గౌడ్ ఇంటి నుండి యలమ్మ దేవి ప్రతిమ విగ్రహం, పల్లకిలో కలశములు, మేళా తాళలతో డప్పు వాయిద్యాల మధ్య పుర వీదుల్లోఊరేగింపుగా బుదవారం నాడు దేవాలయం చేరుకుంది. అడుగు అడుగునా అమ్మవారికి ప్రజలు భక్తి శ్రద్దలతో పూలు, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. దేవాలయం లో యలమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభోత్సవం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు, చంద్రప్ప గౌడ్, శేఖర్, గోవర్ధన్, అయ్యన్న, మూర్తి గౌడ్, ఉమేష్ గౌడ్, పూజారి ఈరేష్, దిలీప్, చందు, కంఠ, పాల్గొన్నారు



శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

# మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లాలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యుఐ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘ నేతలను మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన బౌన్సర్లు అడ్డుకొని కొట్టి కిడ్నాప్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కోసిగి మండలం సిపిఐ ఆఫీస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి గోపాల్, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు తాయన్న, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన మాట్లాడుతూ కిడ్నాప్‌కి పాల్పడిన మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లపై చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుండి 26 కోట్ల రూపాయలను అధికంగా ఫీజులు వసూలు చేశారని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ స్పష్టం చేస్తూ అక్రమంగా వసూలు చేసిన 26 కోట్ల రూపాయలను వెంటనే పేద విద్యార్థులకు చెల్లించాలని తెలిపింది. అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా నిలిపివేయడంపై మోహన్ బాబు యూనివర్సిటీ పై 16 లక్షల జరిమానా విధించింది. అయినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీలో ఫీజుల దోపిడీ ఆగలేదు దీంతో విద్యార్థి సంఘాల నాయకులు తిరుపతి కలెక్టరేట్ వద్ద నిరసనచేపట్టారు. కలెక్టర్ కార్యాలయం కూత వేటు దూరంలో ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులు అక్బర్, వినోద్ లను నిర్బంధించి మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన బౌన్సర్లు గుండాలు దాదాపుగా 40 మంది కార్లలో వచ్చి ద్విచక్ర వాహనాన్ని పడదోసి వారిని కొట్టి కార్లో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరికి ఒకరు తిట్టుకుంటుంటే ప్రైవేట్ శక్తులు చట్టాన్ని అతిక్రమిస్తూ శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తున్నాయని, దౌర్జన్యాలు బెదిరింపులు కిడ్నాప్ లతో చట్టాన్ని అతిక్రమిస్తున్నాయని వారు తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీ అక్రమాలపై నారా లోకేష్ గారికి తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, మోహన్ బాబు యూనివర్సిటీల వంటి ప్రైవేట్ యూనివర్సిటీల ఆగడాలు రోజురోజుకి మితిమీరిపోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ సంఘటనపై స్పందించి, యూనివర్సిటీ గుర్తింపు రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.




మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

# పులికనుమ ప్రాజెక్టు సందర్శన

### టీడీపీ ఇంచార్జి రాఘువేంద్ర రెడ్డి ..

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కోసిగి సమీపంలోని పులికనుమ సాగునీటి ప్రాజెక్టును మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి బుధవారం నాడు సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతి, నీటి నిల్వలు, రైతులకు అందుతున్న సాగునీటి పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలనలో రాయలసీమ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారంగా అనేక కీలక సాగునీటి ప్రాజెక్టులు రూపకల్పన చేసి అమలు చేశారని గుర్తు ఆయన చేశారు
19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలోనే దాదాపు రూ.8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.
ముఖ్యంగా హంద్రి-నీవా ప్రాజెక్టును రూ.3వేల,870 కోట్లతో పూర్తి చేసి దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించారన్నారు. కేవలం 190 రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించి రికార్డు సృష్టించామని చెప్పారు.



పులికనుమ ప్రాజెక్టులో నీటి నిల్వలను పరిశీలిస్తున్న రాఘవేంద్ర రెడ్డి



పులికనుమ ప్రాజెక్టును సందర్శించిన ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి

ప్రస్తుతం రాయలసీమలోని మేజర్, మీడియం, మైనర్ రిజర్వాయర్లు కలిపి మొత్తం 464 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను 366 టీఎంసీల నీరు నిల్వ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు
చెరువులు, జలాశయాలు జలకళతోకళకళాడుతున్నాయని తెలిపారు. ఇదే సమయంలో వైసీపీ పాలనలో రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని కూడా రాఘవేంద్ర రెడ్డి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి సీమను ఎడారి చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.
తుంగభద్ర డ్యామ్ క్రెస్ట్ గేట్లు దెబ్బతిన్న సమయంలో కూటమి ప్రభుత్వం కేవలం ఐదు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేసి సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడిందని గుర్తు చేశారు. ఇదే పాలనలో గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పులికిరం ప్రాజెక్టు వంటి సాగునీటి ప్రాజెక్టులు రైతులకు ప్రాణాధారమని, రాయలసీమ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటి రంగానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు.



ముద్దనూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి

## ముద్దనూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా మధుసూదన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కడప విఆర్‌లో ఉన్న మధుసూదన్ రెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న ఎస్సై మొయిద్దీన్ బదిలీపై ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘిక కార్యక్రమాలు పరోక్షంగా కానీ ప్రత్యక్షంగా కానీ ప్రోత్సహించినా, పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



ఉపాధ్యక్షులు - 2 గా ఎన్నికైన ముద్దనూరు -2 ఎంపీటీసీ జెడి ఇంద్రాణినికి ధృవీకరణ పత్రం అందిస్తున్న అధికారులు

## ఉప మండల అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
స్థానిక మండల కార్యాలయంలో బుధవారం ఉప మండల అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవమైంది. మండల కార్యాలయంలో ఎలక్షన్ అధికారి రామాంజనేయులు, అబ్జర్వర్ జెసి నిధి మీనా ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు - 2 ఎన్నికలో ముద్దనూరు -2 ఎంపీటీసీ జెడి ఇంద్రాణిని ఉప్పలూరు ఎంపీటీసీ రేణుక ప్రతిపాదించారు. ముద్దనూరు -1 ఎంపీటీసీ కళావతి బలపరిచారు. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికైన వైసిపికి చెందిన ఎంపీటీసీ ఇంద్రానికి ఎన్నికల అధికారి డిఎల్‌డిఓ రామాంజనేయులు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బాల ప్రణీత రెడ్డి

## ఆసుపత్రి కమిటీ సభ్యులతో సమావేశం

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో బుధవారం మండల వైద్యాధికారి బాల ప్రణీత్ రెడ్డి అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆసుపత్రి లో మందుల కొరత, ఇబ్బందులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ సభ్యులు ఈ రమేష్ గౌడ్, ముడిపేగౌడ్, కాంతరాజు మహిళ సమాఖ్య అధ్యక్షురాలు గంగమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీ ఫోర్ ద్వారా ఆర్థిక సహాయం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండలంలోని బల్ల గ్రామపంచాయతీ లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన ఆదెమ్మ, మురుగప్ప కుటుంబానికి పీ ఫోర్ ద్వారా ఆర్థిక సహాయం టిడిపి నేతలు అందించారు. ఈ సందర్భంగా 55 వేల రూపాయలు విలువచేసే గొర్రెల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి తోడ్పడుతుందన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, హనుమంతు, పెరిపయ్య, అప్పర్ ,శంకర్, కేశవ, ఎర్రప్ప పాల్గొన్నారు.



పి ఫోర్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న నేతలు

# విద్యా సంస్థలు, రేషన్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

### రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చింతా విజయ్ ప్రతాప్ ..

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండల పరిధిలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చింతా విజయ్ ప్రతాప్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన చైర్మన్, పాఠశాల వంటగదిని మరియు భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.అనంతరం దువ్వూరు పట్టణంలోని చౌకధరల దుకాణాన్ని (రేషన్ షాపు) తనిఖీ చేశారు. నిత్యవసర సరుకుల పంపిణీలో ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారులకు తూకంలో తేడా లేకుండా సరుకులు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను



కస్తూరిబా హైస్కూల్లో వంటగదిని పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చింతా విజయ్ ప్రతాప్

సందర్శించి గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార పంపిణీ తీరును పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహారం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు తహశీల్దార్ సంజీవరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, పాఠశాల సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# బోరు మోటార్ల నిర్వహణపై రైతులకు అవగాహన సదస్సు

### స్మార్ట్ ఫోన్ ద్వారా మోటార్ నియంత్రణ .. టారో టెక్స్‌మో ప్రతినిధులు..

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
వ్యవసాయ రంగంలో పంటలకు నీటి పారుదల అత్యంత కీలకమని, రైతులు తాము వాడుతున్న మోటారు పంపు సెట్ల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని టారో టెక్స్ మో కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండల రాంసాయి నగర్ గ్రామంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టారో టెక్స్ మో కంపెనీ స్థాపించి 69 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రొద్దుటూరు రవి ఎంటర్ ప్రైజెస్ అధినేత రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ.. నిత్యం వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు తమ బోరు బావుల్లో వాడే మోటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.
మోటార్లు మొరాయించకుండా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం పది నిమిషాల పాటు వాటిని రన్ చేయాలని సూచించారు. అదేవిధంగా, పంపు సెట్ల మన్నిక పెరగాలంటే ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిపుణులైన మెకానిక్లతో సర్వీసింగ్ చేయించుకోవడం ఉత్తమమని



రైతులతో సమావేశం నిర్వహించిన టెక్స్‌మో కంపెనీ

వివరించారు.రైతుల సౌకర్యార్థం కంపెనీ ప్రవేశపెట్టిన నూతన సాంకేతికతను ఈ సందర్భంగా పరిచయం చేశారు. 'టారో కనెక్టర్' ద్వారా రైతులు తమ పొలం వద్దకు వెళ్లకుండానే, ఇంటి వద్ద నుండే స్మార్ట్ ఫోన్ సహాయంతో మోటారును ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చని తెలిపారు. మదర్ బోర్డుకు సిమ్ కార్డును అనుసంధానం చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందని, దీనికోసం సంవత్సరానికి కేవలం 500 రీఛార్జ్ చేసుకుంటే సరిపోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ మెకానిక్ నరసింహులు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పూర్తి చేయాలి

### రాయలసీమను కరువు నుంచి కాపాడే ప్రాణాధారం.. జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి..


**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
రాయలసీమ ప్రాంతం దశాబ్దాలుగా తీవ్రమైన కరువుతో అల్లాడుతోందని, తాగునీరు, సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 1985 సంవత్సరంలో రాయలసీమ కరువు పరిస్థితులపై దృష్టి ఆకర్షించేందుకు అప్పటి కాంగ్రెస్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో లేపాక్షి నుంచి పోతిరెడ్డిపాడు వరకు పాదయాత్ర నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. ఆ పాదయాత్రలో జేసీ దివాకర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఉన్నికుంటప్ప, చెంగారెడ్డి, రాచోటి రామయ్య, రాంభూపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీశైలం జలాశయం నుంచి రాయలసీమ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడానికి నంద్యాల జిల్లా పోతిరెడ్డిపాడు వద్ద నీటి నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. తొలుత 4 తూములతో 1,150 క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించిన ఈ వ్యవస్థను, తరువాత మరో 7 తూములు నిర్మించి 40,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచారని వివరించారు.
ఏటేటా వరద రోజులు తగ్గిపోతుండటంతో కేటాయించిన నీటిని సకాలంలో తీసుకోవడం ఆంధ్రప్రదేశ్‌కు కష్టంగా మారిందని, ఫలితంగా చెన్నై నగరానికి తాగునీరు, అలాగే రాయలసీమ ప్రాంత ప్రజలకు కనీస తాగునీరు అందించడం కూడా పెద్ద సవాలుగా మారిందన్నారు.
ఈ నేపథ్యంలో రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులో భాగంగా 2020లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రూ. 3,825 కోట్లు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం



సాంకేతిక అనుమతులు ఇచ్చి టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభించారని చెప్పారు. ధరల పెరుగుదల, పన్నుల మార్పుల కారణంగా ప్రాజెక్టు వ్యయం సవరించబడుతూ రూ. 4,043.23 కోట్లుగా ఆమోదించబడిందన్నారు. ఈ పథకం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నిరంతరంగా భరోసా గల తాగునీటి సరఫరా, చెన్నై నగరానికి 15 టీఎంసీలు తాగునీరు, అలాగే తెలుగు గంగా, శ్రీశైలం కుడి కాలువ, గాలేరు--నాగరి, హంద్రి--నీవా పథకాల కింద ఉన్న సుమారు 9.60 లక్షల ఎకరాల ఆయకట్టుకు అదనపు నీటి సరఫరా సాధ్యమవుతుందని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం తగ్గిన సమయంలో కూడా ఫోర్‌షోర్ నుంచి నీటిని ఎత్తిపోసి సరఫరా చేసేలా ఈ పథకాన్ని రూపొందించారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు అవసరం లేకుండా, అదనపు నీటి కేటాయింపులు లేకుండానే ఈ ప్రాజెక్టు ఉపయోగాలు అందిస్తుందని స్పష్టం చేశారు. భూసేకరణ అవసరం కూడా లేదన్నారు.
పర్యావరణ అనుమతుల జాప్యం కారణంగా పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్‌లో ఉందని తెలిపారు. తదుపరి విచారణ 22-01-2026న జరగనున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించి పనులను పూర్తి చేయాలని కోరారు. ఇప్పటివరకు రూ. 922.93 కోట్లు మేర వ్యయం జరిగిందని, ఇందులో సివిల్ పనులు, యాంత్రిక-విద్యుత్ సరఫరా, పన్నులు, వడ్డీ తదితరాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ప్రాంతానికే లక్షల కోట్ల నిధులు వెచ్చిస్తోందన్నారు. రాయలసీమ ప్రాంత వాసుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరమైన నిధులు కేటాయించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆవుటాల రమణారెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయండి

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కుటుంబ సాధికారిత సభ్యులు ప్రజలకు తెలియజేయాలని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి కోరారు. బుధవారం బందార్లపల్లి పంచాయతీలో సాధికారిత సభ్యులు సమావేశమయ్యారు. ప్రతి పేద కుటుంబానికి పి ఫోర్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. వారి ఆదాయం గుర్తించి మరింత మెరుగుపరిచేందుకు చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పేందుకు సహాయ సహకారాలు అందించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు మునిరెడ్డి, రవి రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సతీష్ ,లక్ష్మీనారాయణ రెడ్డి, ఆనందప్ప, కోదండ రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, చైల్డ్ సేఫ్టీపై అవగాహన

### ఎస్.ఐ. శ్రీమతి కరిమునిస్సా ..

**చిత్తూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్. ఆర్.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో జైన్ ప్రైమరీ పాఠశాలలో మహిళా స్టేషన్ ఎస్.ఐ. శ్రీమతి కరిమునిస్సా సిబ్బంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే పిల్లలకు తమ శరీర పరిమితులు, మంచి స్పర్శ-చెడు స్పర్శ మధ్య తేడా తెలిసేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎవరి తాకుడైనా అసౌకర్యంగా అనిపిస్తే వెంటనే నమ్మకమైన పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయాలని పిల్లలకు వివరించారు.
అలాగే పిల్లల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై ఆమె మార్గదర్శనం చేశారు. అపరిచితులిచ్చే బహుమతులు స్వీకరించవద్దని, తెలియని వ్యక్తులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.
పిల్లల్లో పెరుగుతున్న మొబైల్ ఫోన్ వినియోగంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. అధికంగా మొబైల్ ఉపయోగించడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గడం, నిద్రలేమి, కంటి సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. రోజువారీ జీవితంలో ఆటలు, పుస్తక పఠనం, కుటుంబంతో గడిపే సమయాన్ని పెంచాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ ఉంచుతూ పరిమిత సమయం మాత్రమే అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

## కస్తూరిబా గురుకుల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
దువ్వూరు మండల పరిధిలోని పుల్లారెడ్డి పేట కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల నందు 42 మంది విద్యార్తినిలకు ఉచితంగా కంటి అద్దాలను దువ్వూరు వైద్యాధికారులు పంపిణీ చేశారు, ఈ సందర్బంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత మరియు ఆప్థాలామిక్ ఆఫీసర్ జి. చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ అందత్వ నివారణ లో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కంటి అద్దాలు ఇస్తున్నట్లు తెలిపారు, కంటి ఆరోగ్యశీ పట్ల విధ్యా ర్థులు జాగ్రత్త లు తీసుకోవాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్. మల్లేశ్వరి ఏ ఎన్ ఎం మాధవి లత మరియు ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రావణి , ఏ ఎన్ ఎం చెన్నకృష్ణమ్మ, ఆశాకార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



అమరావతికి తరలివెళ్తున్న సాగునీటి సంఘం అధ్యక్షులు, తదితరులు

## అమరావతికి తరలిన నీటి సంఘం అధ్యక్షులు

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
రాష్ట్ర రాజధాని అమరావతిలోని పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాగునీటి సంఘాల అధ్యక్షులు రామకుప్పం మండలం నుంచి తరలి వెళ్లారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ కుప్పం నియోజవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా జలాలను అపర భగీరధుడుల అందించారు. సాగు త్రాగు దశాబ్దాల కలను నెరవేర్చి కుప్పం నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్, శ్రీనివాసులు రెడ్డి, పద్మనాభరెడ్డి, సురేష్, గిరిదాసు, అల్లి శీన, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగదేవతలకు వార్షిక పూజలు

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
మండల కేంద్రంలో అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద నెలకొని ఉన్న నాగదేవతల వార్షిక పూజలను ఉభయ దారులు అత్యంత వైభవంగా జరిపారు. బుధవారం కలశస్థాపన, గణపతి హోమం,అగ్ని హోమం, నిర్వహించి నాగదేవతలకు పంచామృతాభిషేకలు నిర్వహించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్థానిక భక్తాదులు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులు సేపూరు సుబ్రహ్మణ్యం శెట్టి కుటుంబీకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.




నాగదేవతలు ఆలయం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

## వెనుకబడిన ప్రాంతాలను అటకెక్కించిన కేంద్ర బడ్జెట్!

### ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే పరిష్కారం..

2026-27 కేంద్ర బడ్జెట్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు పేదలకు బుక్కెడు అన్నం పెట్టలేని ఈ బడ్జెట్ ఎన్ని లక్షల కోట్లు అయినా అంకెల గారడీ తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.



చివరికి రెక్కల కష్టం చేసుకుని బ్రతికే కూలీలకు సైతం పని హక్కు ను దూరం చేసింది.
విభజన హామీలను తుంగలో తొక్కి, నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని అపహాస్యం చేసింది. ఇంత అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వానికి,ఆంధ్ర ప్రదేశ్ కూటమి మద్దతు ఉపసంహరించుకోవాలి. విడిపోయి గొంతుల లోతు కష్టాలలో ఇరుక్కుపోయిన నవ్యాంధ్రప్రదేశ్ కు విభజన హామీలను అమలు చేసి ఆదుకోవాల్సింది పోయి, వాటిని అటకెక్కించి 12 సంవత్సరములుగా మోసం చేస్తున్నది.
రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు మరింత ద్రోహం తలపెట్టింది. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజల ముందు రెండు పరిష్కారాలు కన బడుతున్నాయి,అవి ఒకటి వలసలు,ఆత్మహత్యలు. రెండు మరో విభజన. ప్రత్యేక ప్రాంతాలుగా (రాష్ట్రాలు) విడిపోవడం.
2014 కేంద్ర క్యాబినెట్ ఆమోధించిన విభజన చట్టం ప్రకారం,చట్టబద్ధంగా రాష్ట్రానికి మరియు ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలకు రావాల్సిన బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ, ప్రత్యేక రాయితీలు ఇచ్చి పరిశ్రమలు నెలకొల్పడం కోసం ప్రత్యేక హోదా,ఎయిమ్స్ తరహా వైద్యం,ప్రభుత్వ రంగంలో విద్య,పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం,అత్యంత వెనుకబడిన ఉత్తరాంధ్రకు జీవనాడి అయిన విశాఖ ఉక్కు ను ప్రభుత్వ రంగంలో నడపడం,అత్యంత వెనుకబడిన రాయలసీమలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, హంద్రీ-నీవా,గాలేరు- నగరి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులు గా ప్రకటించి,సత్వరం పూర్తి చేసి నికరజలాలు కేటాయించడం,రాయలసీమ ప్రాంతంలో విద్య,వైద్య,సేద్యం రంగాలలో ప్రభుత్వానికి సమాంతరంగా పనిచేస్తున్న ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించడం లాంటి, నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి అత్యంత కీలకమైన అంశాల ప్రస్తావనే లేకుండా కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం అంటే ఈ ప్రాంతాల ప్రజల పట్ల లెక్కలేని తనం, రాష్ట్ర ప్రభుత్వం సాధించలేని చేతగానితనం.
అందుకే ప్రజాసంఘాలు, పౌర సమాజం,మేధావులు, పార్టీలకు అతీతంగా ఏకమై నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే కార్యక్రమాలకు పూనుకోవాలి, ఆ పోరాటాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడాలి.మీడియా ఈ ప్రాంత పరిస్థితులను నిష్పక్షపాతంగా,కేంద్ర ప్రభుత్వం కళ్ళకు కట్టినట్లుగా కథనాలు రాయాలి.
రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జరిగే పోరాటాలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ముందు వరుసలో ఉంటుంది.

- కేవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక', అనంతపురం.


# అంతా 'ఘనులే'.. అక్రమ తవ్వకాలు 'మామూలే'....

### కొండుపల్లిలో మైనింగ్ మాఫియా ఆగడాలు.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెదిరింపులు.. ఏటా కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలో రూ. కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ తవ్వకాలు, రవాణాను అడ్డుకోవడానికి తమకు పోలీసుల రక్షణ కావాలంటూ పోలీసు ఉన్నతాధికారులను సంబంధిత అధికారులు ప్రాధేయపడుతున్నారంటే ఇక్కడ మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో వేళ్లూనుకుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తనకు సంబంధమే లేని సర్వే నం. 319-ఎ1, బి1లలోని భూమిలో ఓ అక్రమార్కుడు తవ్వకాలు సాగిస్తున్నాడని, తాఖీదులు జారీ చేసినా తవ్వకాలు ఆపడం లేదని ఓ గనుల శాఖ అధికారి అ క్షేత్రస్థాయికి వెళితే పోలీసుల ఎదుటే అతను చేసిన వీరంగం అంతా ఇంతా కాదు. యాడికి మండలానికి చెందిన మరో ఇద్దరు అక్రమాల ఘనులు కొండుపల్లిలోని సర్వే నంబర్లు 688.697,698, 699లలోని సబ్ డివిజన్ భూమిలో ఏ మాత్రం అనుమతులు లేకుండా.. గనుల శాఖకు చెందిన గనుల జాబితాలోనే లేకపోయినా 'పెద్దల' పేరు చెప్పుకుంటూ రెండు సొరంగాలు తవ్వి ఇప్పటి వరకు 8,000 టన్నులకు పైగా అక్రమంగా బైరైట్ తవ్వుకొన్నట్లు, రూ. 1.60 కోట్లకు పైగా సొమ్ము చేసుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. 693,694,695 తదితర సర్వే నంబర్లలోని ఓ గనికి 2022 మార్చి 21న 25,330 టన్నుల ఖనిజం నిబంధనలకు విరుద్ధంగా తరలించారని రూ. 6.41 కోట్లు జరిమానా విధించారు. ఈ గని యజమానులు రివిజన్ వెళ్లడంతో గనులశాఖ ఈ గనిని నాట్ వర్కింగ్ జాబితాలో చేర్చినప్పటికీ తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. 24 గనుల్లో తవ్వకాలు నిలిచిపోయాయని గనులశాఖ పేర్కొంటున్నా 90 శాతం గనుల్లో తవ్వకాలు సాగుతూనే ఉండటం విశేషం. ఇలా చెప్పుకుంటూ పోతే కొండుపల్లిలో ఉన్న భూగర్భగనుల యజమానుల్లో నలుగురైదుగురు మినహా ఏ ఒక్కరూ నిబంధనలు పాటించకుండా ఖనిజాన్ని దోచేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ సొమ్ము రూ.900 కనీసం లు కూడా చెల్లించకుండా ట్రేడర్స్, అక్రమార్కులు కలసి ప్రభుత్వానికి పంగనామాలు పెడుతుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. అధికారులు బుధవారం తనిఖీలకు వస్తున్నారని తెలుసుకొని దాదాపు 15 మంది ఘనులు తమ పెట్టెలను తిప్పేసి, తాళ్లను చుట్టేసి కార్మికులను కనపడకుండా చేయడం విశేషం.

**ఏళ్లుగా వేళ్లూనుకున్న అక్రమాలు**

కొండుపల్లి గనుల్లో గత 20 ఏళ్ల నుంచి అక్రమాలు వేళ్లూనుకున్నాయి. ఇక్కడున్న భూగర్భ గనుల్లో విలువైన బ్రైటైట్ ఖనిజం ఉండటంతో వక్రమార్గంలో నులువుగా సంపాదించవచ్చునే ఆశతో కొందరి అక్రమార్కుల కన్ను ఈ గనులపై వడుతోంది. అనుమతులు కొంత.. అక్రమాలు భూగర్భమంతా అన్నట్లు భూగర్భంలో పక్కవాడి భూమిలోకి చొచ్చుకొని పోయి ఖనిజాన్ని తోడేయడం, పంచాయతీలు చేసుకోవడం, రాయల్టీలకు ఎగనామం పెట్టడం ఇక్కడ రివాజుగా మారింది. ఇక్కడున్న దాదాపు 42 భూగర్భ గనుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయడానికి కడవుచేతపట్టుకొని వస్తున్న దాదాపు 600 మంది కార్మికుల రక్షణను గనుల భద్రత శాఖ గాని, యజమానులు గాని ఏ మాత్రం



తనిఖీలకు వస్తారని తిప్పేసిన పెట్టెలు




తనిఖీలకు వస్తారని తిప్పేసిన విడదీసిన యంత్రాలు

పట్టించుకోవడం లేదు. ఏదైనా జరగరానిది జరిగితే సంబంధిత అధికారులు చేసే హడావుడిని తగ్గించడానికి వారి చేతులు తడిపి వీరి చేతులు దులుపుకుంటున్నారు. ఇక రాయల్టీల విషయంలో కొందరి అక్రమాలు చూస్తే సంబంధిత అధికారులకే మతి పోతోంది. ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసేకొద్దీ అక్రమార్కులు వక్రమార్గాలు ఎంచుకుంటూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ సొమ్మును దోచుకొని దాచుకుంటున్నారు. ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ పెద్దలను అడ్డం పెట్టుకొని ఖనిజ దోపిడీని యధేశ్చగా సాగిస్తున్నారు. కొందరు కొండుపల్లిలో దొంగల్లాబయట దొరల్లా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సమన్వయానికి సమూల సమాధి..**




ఖనిజాన్ని వెలకితీసే సొరంగం




అక్రమంగా తవ్వి నిల్వ ఉంచిన ఖనిజం

కొండుపల్లిలో సాగుతున్న ఖనిజ అక్రమ తవ్వకాలపై పటిష్ఠ పర్యవేక్షణ సాగాలంటే సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉంటేనే అడ్డుకట్ట పడేది. రూ. కోట్లలో ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే ఇక్కడి విలువైన ఖనిజం పట్ల ఏ శాఖా పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదు. ఆయా గనుల భూములను సర్వే చేసి ఎన్వోసీ ఇచ్చే రెవెన్యూ శాఖ, గనులకు అనుమతిచ్చే గనులు భూగర్భ శాఖ, కార్మికులు, పరిసరాల రక్షణను పర్యవేక్షించే గనుల భద్రతా శాఖ, పర్యావరణాన్ని, కాలుష్యాన్ని పట్టించుకునే కాలుష్య నియంత్రణ మండలి, ప్రమాదాలు జరిగితే కేసులు నమోదు చేసి కట్టడి చేయాల్సిన పోలీసు శాఖ.. ఇలా అన్ని శాఖల మధ్య కొరవడిన సమన్వయం అక్రమార్కు లకు వరంగా మారింది. అడిగేదెవరు.. ఆపేదెవరు అన్నట్లు కొందరు అక్రమార్కులు తమ అక్రమ సంపాదనతో అడ్డదారి తొక్కే అధికారులకు ఎరవేసి తమ పబ్బం గడుపుకుంటున్నారు. భూగర్భంలో హద్దులు దాటి ఎవరు.. ఎక్కడి వరకు తవ్వుకుంటున్నారో పర్యవేక్షించే అధికారులు గాని, నిబంధనలు పాటించని గనుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తవ్వకాలు పునరావృతం కాకుండా నిబంధనలు పక్కా అమలయ్యేలా చూడాల్సిన అధికారులు గాని, తవ్వకాలు, రవాణా నిక్కచ్చిగా జరుగుతోందా లేదా అని చూసే గనుల శాఖ, నిఘా అధికారులు గాని కంటికి కనిపించకపోవడంతో విలువైన ఖనిజం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది.



ఖనిజాన్ని వెలికితీసే సొరంగం




కొండుపల్లిలో ఖనిజ దోపిడీకి ఈ సొరంగాలే సాక్ష్యం

---

### రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు

# శ్రీకారం చుట్టిన ఘనత టిడిపిదే

### ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు..

**రాయదుర్గం/ డి హిరేహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
గత పాలకుల నిర్లక్ష్యానికి రాళ్ళసీమగా తయారైన రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి వ్యవసాయానికి జీవనడిగా తయారుచేసిన ఘనత ఆంధ్రుల ఆద్యుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సీమ ప్రాజెక్టుల స్థితిగతులపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. సీమ రైతులు నీటి కష్టాల నుండి గట్టెక్కాలంటే ప్రాజెక్టుల నిర్మాణమే మదిలో అనుకున్న తెలుగుదేశం పార్టీ అధినాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు రాయలసీమలో ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకరం చుట్టాడని ఆయన అన్నారు. ప్రభుత్వాలు మారడంతో మళ్లీ రాయలసీమలో ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తిగా మందగించాయని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయలసీమ ఎడారిగా తయారయ్యే పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా, గాలేరు- నగరి, వెలిగొండ, పోలవరం ప్రాజెక్టు పనులకు ప్రాధాన్యం ఇచ్చారని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుల వల్ల లక్షలాది ఎకరాలు ఆయకట్టు భూమి సాగులోకి వచ్చిందని, లక్షలాది కుటుంబాల లబ్ధి పొందాయని ఆయన తెలిపారు. వైకాపా పరిపాలనలో ప్రాజెక్టులు ఎక్కడెక్కడే నిలిచిపోవడంతో సీమ రైతాంగం చితికుల పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పేరుతో కోట్లాది రూపాయలు వైకాపా పార్టీ అధినేత ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దోచుకున్నాడని ఆయన ఆరోపించారు.

వైకాపా పరిపాలనలో ప్రాజెక్టుల నిర్మాణ పనులకు నిధులు కేటాయించకపోవడంతో నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులు అర్ధాంతంగా ఆగిపోయాయని కాలువ మండిపడ్డారు. అధికారం పోయాక ఇప్పుడు వైకాపా నాయకులు ముసలి కన్నీరు కారుస్తూ ప్రాజెక్టుల సందర్శన చేయడం సిగ్గు అనిపించడం లేదా అని కాలువ వైకాపాను సూటిగా ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నిర్మాణం పనులకు 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అభ్యంతరాలు చెప్పిన మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2024 సంవత్సరం వరకు ఎందుకు మౌనంగా ఉన్నాడని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నుండి ఎందుకు అనుమతులు తీసుకోరాలేదని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు వైకాపా నాయకులను సూటిగా ప్రశ్నించారు.

రాయలసీమకు వరప్రసాదంగా ఉంటున్న తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మత్తులు చేపట్టకపోవడం, హంద్రీ-నీవాకు 5 ఏళ్ల పరిపాలనలో కనీసం ఒక్క పైసా కూడా విద్యుత్ బిల్లులు కట్టకపోవడం, రాయలసీమకు అదనంగా ఒక చుక్క నీరు కూడ తీసుకోరాని అసమర్థత పరిపాలన మీది కాదా అంటూ వైకాపా పార్టీపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మండిపడ్డారు. నేడు రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాలువ చేశారు. రాయలసీమ ప్రాజెక్టులు నీటి వనరులలో 464 టీఎంసీల సాగునీరును నిలువ చేసుకునే సామర్థ్యం ఉందని రాయలసీమ ప్రాంతానికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు దాదాపు 360 టీఎంసీ నీరును నిలువ చూసుకుంటున్నామంటే అది నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గుర్తు చేశారు. కరువుకు మారుపేరు పేరుందిన అనంతపురం జిల్లాలో పీఏబీఆర్ ప్రాజెక్టు మొదలుకొని ఎంపీ ఆర్, జీడిపల్లి, గొల్లపల్లి ప్రాజెక్టులతో పాటు చెరువులు కుంటలు సాగునీటితో కళకళలాడుతున్నాయంటే అది నారా చంద్రబాబు నాయుడు దక్షత పనితీరు అంటూ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

రాయలసీమ రైతాంగం పై నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక శ్రద్ధ రైతుల పట్ల మమకారం ఉంది కాబట్టే రాయలసీమ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాడని ఎమ్మెల్యే కాలువ అన్నారు. రాయలసీమ ప్రాజెక్టు పనులకు భారీ ఎత్తున నిధులు కేటాయించి ప్రాజెక్టుల నిర్మాణ పనులు పరుగులు పట్టిస్తున్నాడని ఆయన అన్నారు. గతంలో 2014-2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టు పనులకు12,100 కోట్లు నిధులు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు అంటూ కాలువ పేర్కొన్నారు. అనంతరం వైకాపా ప్రభుత్వం ఏర్పాటైన 2019-2024 సంవత్సరం మధ్యకాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే సీమ ప్రాజెక్టుకు ఖర్చు చేశాడని కాలువ ఎద్దేవా చేశారు

. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీమ ప్రాజెక్టు పనులకు ఎనిమిది వేల నిధులు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మూడు వేల కోట్లతో హంద్రీ-నీవా ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి చేసి 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచామని ఆయన అన్నారు. దీన్నిబట్టి ఎవరికి రాయలసీమ రైతాంగం పై ప్రేమ ఉంది ? ఎవరు రాయలసీమ రైతాంగాన్ని కాపాడుతున్నారు ? ఎవరు రాయలసీమ ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు ? రాయలసీమ ప్రజలు ఆలోచించాలని కాల్వ శ్రీనివాసులు కోరారు. వైసిపి నాయకులు మాత్రం కులాల మధ్య రెచ్చగొట్టడం దేవాలయాలు పడగొట్టడం కబ్జాలు చేయడం దోచుకుని దాచుకోవడం ఇలాంటివి తప్ప ఆ పార్టీకి మంచి పరిపాలన అందించే ఆలోచన ఏ కోసానా లేదని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాలా హనుమంత్ రెడ్డి డి హిరేహాల్ మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి రాయదుర్గం పట్టణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండి కృష్ణమూర్తి సీనియర్ నాయకులు టంకశాల హనుమంతు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

---

# క్యాన్సర్‌పై కేజీబీవీ విద్యార్థులకు అవగాహన

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
బెళుగుప్ప కేజీబీవీ విద్యాలయంలో బుధవారం వైద్యాధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలో సమాజ జీవన ప్రమాణాలు పెరగడం జీవనశైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని బిపి, షుగర్లతోపాటు ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదవుతున్నాయన్నారు. అనేక వివరాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నబాయి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ ఏఎన్ఎం రాధమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



బెళుగుప్ప కేజీబీవీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్న

---

### భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా

# సమన్వయంతో పని చేయాలి

### యస్ఐ శివ...

**బెళగుప్ప (తెలుగోడు), ఫిబ్రవరి 4 :**
జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బెళుగుప్ప మండలం పరిధిలోని రామసాగరం గ్రామ సమీపాన పెన్నా నది ఒడ్డున వెలసిన బూదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి ఈనెల 6 శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఎస్ఐ శివ బుధవారం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు, కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్వామివారి దర్శనం, మాఘస్నానాలు, శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ దర్శనం లో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు, గ్రామ నాయకులు, ఆలయ ప్రధాన అర్చకులు జ్ఞానేశ్వరస్వామి తో ఎస్సై శివ చర్చించారు. బ్యారికేడ్ల ఏర్పాటు, పార్కింగ్, రథోత్సవం సందర్భంగా భక్తులు ఏర్పాట్లు ను పరిశీలించారు...



బూదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ శివ



బూదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ శివ



# అవతార్ లెవల్లో వారణాసి మూవీ


రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న 'వారణాసి' ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఎన్నో రోజుల నుంచి అప్‌డేట్స్ కోసం ఎదురుచూసిన అభిమానులకు చాలా విశేషాలు వచ్చేశాయి. చిత్రబృందం ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' గురించి పంచుకుంది. దీంతో ఈ చిత్రం ఒక్కసారిగా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. రాముడిగా మహేశ్‌బాబు కనిపించనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక రాజమౌళి ఈ సినిమా నిడివితో పాటు 'అవతార్'తో పోల్చడం గురించి మాట్లాడారు. నాకు ఉన్న కొన్ని కమిట్‌మెంట్‌ల కారణంగా మహేశ్‌బాబుతో సినిమా ఆలస్యం అయింది. లేదంటే 15 ఏళ్ల క్రితమే తీసేవాడిని. ఇప్పుడు వారణాసిని భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్‌లలో సందడి చేయనుంది. నేను సినిమాలు ఆలస్యం చేస్తాననే చెడ్డపేరు ఉంది. ప్రొడక్షన్ పనులు లేట్ చేస్తానని వాయిదాలు వేస్తానని అంటారు. ఈ విషయంలో నెటిజన్లు కూడా చాలాసార్లు కామెంట్స్ చేశారు. 'వారణాసి' 3.20 గంటల నిడివితో విడుదలవుతుంది. ఇంత ఎక్కువ నిడివిలో మూడు నిమిషాలు ఆసక్తిగా లేకపోయినా వెంటనే ఆడియన్స్ ఫోన్ తీసుకుంటారు. మేం అందుకే చాలా జాగ్రత్తగా ఎక్కడా బోర్ కొట్టకుండా దీన్ని రూపొందిస్తున్నాం. ప్రేక్షకుడికి ప్రతి క్షణం ఆసక్తి కలిగేలా.. కొత్త అనుభవాన్ని ఇచ్చేలా దీన్ని తీర్చిదిద్దుతున్నాం అని రాజమౌళి తెలిపారు. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన ప్రపంచం 'అవతార్'తో రాజమౌళి 'వారణాసి'ని పోల్చడంపై ఆయన మాట్లాడారు. అలాంటి వ్యక్తితో పోల్చడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నా. కానీ, ఆయనతో నన్ను పోల్చొద్దు. ఆయన ఒక శిఖరం. ఆయన మాస్టర్. నేను ఇంకా విద్యార్థినే. 'వారణాసి'లో 25 నిమిషాలు పురాణాలపై చిత్రీకరించాం. ప్రేక్షకులు ఎప్పటికీ ఆ సన్నివేశాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఇంతవరకూ మాత్రమే చెప్పగలను అని దర్శకధీరుడు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక ఈ సినిమాలో మహేశ్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. దయచేసి నాకు ఈ సినిమాలో డ్యాన్స్ వేసే అవకాశం ఇవ్వండి. మంచి పాట ఉండేలా చూడండి' అని చెప్పాని ప్రియాంక అన్నారు. ఈ సినిమాలో వారి పాత్రల దగ్గర నుంచి కథ ఎలా మొదలైంది వరకూ మహేశ్ బాబు విశేషాలు తెలిపారు. 15 ఏళ్ల కిత్రమే రాజమౌళి దర్శకత్వంలో చేయాల్సిఉంది. ఇప్పటికి అది కుదిరింది. 'ఆర్‌ఆర్‌ఆర్' పూర్తయిన తర్వాత ఏడాది పాటు దీని స్క్రిప్ట్ గురించి ఆలోచించారు. నన్ను ఆఫీసుకు పిలిచి 'వారణాసి' స్క్రిప్ట్ గురించి చెప్పారు. కథ విని ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకూ రాజమౌళి చేసిన అన్ని చిత్రాల కంటే ఇది భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. యాక్షన్, అడ్వెంచర్, పురాణాలు, టైమ్ ట్రావెల్.. ఇలా ఎన్నో ఉన్నాయి. రాజమౌళి అభిమానిగా ఈ సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఉన్నాను. ఇందులో హీరోగా చేయడానికి మొదట్లో భయపడ్డాను. రాజమౌళి కథను వివరించిన విధానం నా భయాన్ని పోగొట్టిందని మహేశ్ బాబు అన్నారు. 'వారణాసి'లో లుక్స్ కోసం ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2024 నుంచి ఈ పనిలోనే ఉన్నాం. గతేడాది జర్మనీ కూడా వెళ్లాం. నేను ఇందులో రాముడి పాత్ర పోషించాను. రాముడు అంటేనే హుందాతనం.. ఆయనకు ప్రత్యేకమైన భంగిమ ఉంటుంది. నిలబడే విధానం దగ్గర నుంచి పాత్రలో నటించడం వరకూ ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2,3 నెలలు దానికోసమే కష్టపడ్డాం. రాజమౌళి నేను పరిగెత్తే విధానాన్ని కూడా మార్చారు. దానికోసం 6 నెలలు శిక్షణ తీసుకున్నాను. సినిమాలో రెండు షాట్ల కోసం ఇదంతా చేశాం. ఆయనకు సినిమాపై ఉన్న శ్రద్ధ ఎలాంటిదో చెప్పడానికి ఈ ఒక్క విషయం చాలు. ఈ సినిమా భారీస్థాయిలో విడుదలవుతుంది. 'వారణాసి' లో విలన్ పాత్ర కోసం మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను ఎంపిక చేయడం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో ఇదే అత్యంత విభిన్నమైన, అంచనా వేయలేని పాత్ర అని ఆయన తెలిపారు. ఈ కుంభ క్యారెక్టర్ పూర్తిగా గ్రే షేడ్స్‌తో సాగుతుందని చెప్పారు. ఎప్పుడు ఏం చేస్తాడో ప్రేక్షకులు ఊహించలేని విధంగా ఈ పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. తన నిజజీవితానికి పూర్తిగా భిన్నమైన డార్క్ రోల్ కావడం వల్ల ఇది తనకు పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వీల్‌చైర్, 'డాక్టర్ ఆక్టోపస్' తరహాలో రోబోటిక్ చేతులు వంటి ఎలిమెంట్స్‌తో పృథ్వీరాజ్ లుక్ భయానకంగా ఉండనుందని సమాచారం. కేవలం కళ్లతోనే భయపెట్టే విధంగా ఈ పాత్రను డిజైన్ చేశారనే ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమాల్లో ఇప్పటివరకు చూడని సైకలాజికల్ విలన్‌గా 'కుంభ' నిలుస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి 'వారణాసి'లో హీరో మహేష్ బాబు పోషిస్తున్న 'రుద్ర' పాత్రకు సమానంగా నిలిచే 'కుంభ' విలన్ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశముంది.

# బైకర్‌లో రాజశేఖర్ పవర్‌ఫుల్ రోల్



ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది.ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బు÷-లలెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది.గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. 'ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది' అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి.

# బోర్డర్-2 కబ్ ఘర్ ఆవోగి సాంగ్




బోర్డర్-2 నుంచి ఘర్ కబ్ ఆవోగే సాంగ్ విడుదల

బాలీవుడ్ క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాన్ని సాధించి సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమాలోని ఎమోషనల్ సాంగ్ 'ఘర్ కబ్ ఆవోగే పూర్తి స్థాయి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. 1997 నాటి ఐకానిక్ పాటను పునర్నిర్మించిన ఈ వెర్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పాటను ఒరిజినల్ గాయకులు సోనూ నిగమ్, రూప్ కుమార్ రాథోడ్‌లతో కలిసి నేటి తరం గాయకులు అర్జిత్ సింగ్, విశాల్ మిశ్రా, దిల్జీత్ దోసాంజ్ అద్భుతంగా ఆలపించారు. అను మాలిక్ స్వరపరిచిన ఒరిజినల్ ట్యూన్‌కు సంగీత దర్శకుడు మిథూన్ సరికొత్త హంగులు అద్దారు. దాదాపు 10 నిమిషాల నిడివి గల ఈ వీడియో సాంగ్‌లో సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్ మరియు అహన్ శెట్టి సైనికుల భావోద్వేగాలను, వారి త్యాగాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. 1971 భారత్-పాక్ యుద్ధ నేపథ్యంలో అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 23, 2026న విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.


# ప్రేమలు సీక్వెల్ ఆగిపోలేదు



ప్రేమలు సీక్వెల్ ఆగిపోలేదు
మలయాళ సెన్సేషనల్ హిట్ 'ప్రేమలు' చిత్రానికి సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. 'ప్రేమలు 2' అంటూ ఈ సీక్వెల్ రాబోతుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయిందంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నిలిచిపోలేదని కేవలం తాత్కాలికంగా వాయిదా పడిందని స్పష్టం చేసింది. 2024 ఏప్రిల్‌లో ఎంతో గ్రాండ్‌గా ప్రకటించిన ఈ సీక్వెల్‌ను 2025లో ఏడాది విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది 2026 సమ్మర్‌కి పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు చిత్ర దర్శకుడు గిరీష్ ప్రస్తుతం మమితా బైజు, నివిన్ పౌలీలతో కలిసి 'బెత్లెహెం కుటుంబ యూనిట్' అనే మరో ప్రాజెక్ట్‌లో బిజీగా ఉండటం కూడా ఒక కారణమని తెలుస్తుంది. తెలుగులో ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, చిత్ర నిర్మాణ సంస్థ 'భావన స్టూడియోస్' నుండి ఈ పుకార్లపై ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

# చిరుమూవీలో సారా అర్జున్



మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.